నవతెలంగాణ
ఆదిలాబాద్
1
శుక్రవారం | ఆగస్టు 02, 2024 | www.navatelangana.com

పరిశుభ్రతపై అవగాహన

తలమడుగు : మండలంలోని సోనాపూర్, మర్రిగూడ, లక్ష్మీపూర్ గిరిజన గ్రామాలలో గురువారం సకల కళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాళ్లే శ్రీధర్ మాట్లాడుతూ వర్షాకాలంలో కొత్త నీరు చేరుతుందని, అందుకని తాగే నీటిని గోరువెచ్చగా చేసుకొని తాగాలని కోరారు. ఇంటి ముందు గుంతలు, డ్రమ్ములలో నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా చుట్టుపక్క పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడికైనా వెళ్లొచ్చిన తర్వాత చేతులు, కాళ్ల సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం వేప ఆకు పొగతో దోమలు, ఈగలను తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి ఆనంద్, ప్రవీణ్‌కుమార్, ఆయా గ్రామాల గ్రామ పటేళ్ల పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్‌కు సన్మానం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.తుకారాం నిర్మల్ ప్రభుత్వ కళాశాలకు, లెక్చరర్ ఎస్.భోజరాం(హింది) నిజామాబాద్ జిల్లా మాక్లూరు జూనియర్ కళాశాలకు బదిలీపై వెళుతున్న తరుణంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, చిన్నయ్య, విఠల్, మహేందర్, సాయినాథ్, శ్రీధర్, సాయినాథ్ పాల్గొన్నారు.



పారిశుధ్య లోపం..వ్యాధులకు మూలం..!

- వర్షాలతో అపరిశుభ్రంగా మారిన పల్లెలు
- బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకూ డబ్బుల్లేని వైనం
- దోమల స్వైర విహారంతో ప్రబలుతున్న జ్వరాలు
- నివారణకు క్షేత్రస్థాయిలో కనిపించని చర్యలు

పరిశుభ్రంగా ఉండాల్సిన పల్లెలు కంపు కొడుతున్నాయి. వరుస వర్షాలతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఫలితంగా దోమలు వృద్ధి చెంది వివిధ రకాల వ్యాధులకు కారణమవుతోంది. ఓ పక్క జ్వరాలను అదుపు చేసేందుకు వైద్యశాఖ శిబిరాలు నిర్వహిస్తుంటే.. వ్యాధులకు కారణమవుతున్న అపరిశుభ్రాన్ని పారద్రోలడంపై పంచాయతీశాఖ మాత్రం దృష్టిసారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది వరకే జిల్లా ఉన్నతాధికారులు ఆయా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పల్లెల శుభ్రతపై దిశానిర్దేశం చేశారు. కానీ ఆయా శాఖలు మాత్రం పూర్తిస్థాయిలో దృష్టిసారించడంలేదనే ఆరోపణలున్నాయి. మరోపక్క పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు సైతం గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో పల్లెలు నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు సైతం డబ్బుల్లేని పరిస్థితి ఉందని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.



నార్నూర్ మండలం మలంగి తండాలో అపరిశుభ్ర వాతావరణం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో జ్వరాల తీవ్రత అంతకంతకూ పెరిగిపోతోంది. జ్వర బాధితులతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పల్లె, పట్టణం తేడా లేకుండా అనేక ప్రాంతాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వైరల్ జ్వరాలతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు సైతం వస్తుండటం కలకలం రేపుతోంది. ఇప్పటికే వైద్యఆరోగ్యశాఖ పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అదుపు చేసే చర్యలు చేపట్టగా.. ఇంకా అనేక పల్లెలు జ్వర బాధితులతో ఇబ్బందులు పడుతున్నాయి. తాజాగా నేరడిగొండ మండలం పీచర గ్రామంలో ఇంటికొకరు చొప్పున జ్వరంతో మంచం పట్టగా.. వైద్యాధికారులు స్పందించి అక్కడ శిబిరం ఏర్పాటుచేసి చికిత్సలు అందించారు. కానీ ఈ జ్వరాలన్నింటికీ పారిశుధ్యలోపమే ప్రధాన కారణమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. పల్లెల్లో నిధుల కొరత కారణంగా రెగ్యూలర్‌గా చేపట్టాల్సిన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతోందని తెలుస్తోంది. గత ఆరు నెలల నుంచి నిధులు రాకపోవడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుతో పాటు చెత్త సేకరించే ట్రాక్టర్ల మరమ్మతులకు కూడా డబ్బుల్లేని పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేయగా.. పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించేందుకే సరిపోయింది. మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించినా..వారు సైతం పారిశుధ్యంపై దృష్టిసారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



సిరికొండ మండల కేంద్రంలో ఇండ్ల మధ్య పిచ్చిమొక్కలు

దోమల స్వైర విహారం..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1512 పంచాయతీలు ఉండగా ఆదిలాబాద్‌లో 468, మంచిర్యాలలో 311, నిర్మల్ జిల్లాలో 396, కుమురంభీం ఆసిఫాబాద్‌లో 335 పంచాయతీలున్నాయి. వర్షాల కారణంగా పల్లెలన్నీ పచ్చదనం సంతరించుకుంటున్నా..స్వచ్ఛదనం లేకపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పల్లెల్లో ఇండ్ల చుట్టూ మురికినీరు నిల్వ ఉండటం.. ఏపుగా పిచ్చిమొక్కలు పెరగడం.. రోడ్ల పక్కనే గడ్డి మొలవడం.. ఖాళీ స్థలాలు చెత్తచెదారంతో నిండిపోవడం వంటి కారణాలతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా మురికికాల్వలు, అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు ఫాగింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉండగా.. నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పంచాయతీ కార్యదర్శులు చిరుద్యోగులు కావడ.. సామగ్రి కొనుగోలుకు రూ.లక్షల్లో ఖర్చు కావడం వంటి సమస్యల కారణంగా సొంతంగా డబ్బులు పెట్టుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఒకవేళ సొంత డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసినా బిల్లులు వస్తాయో..రావో అనే అనుమానం వారిని వెంటాడుతోంది. ఈ సమస్య మీద దృష్టిసారించాల్సిన ప్రత్యేక అధికారులు మనకెందుకులే అనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరూ పట్టించుకోకపోవడం మూలంగా పల్లెల్లో దుర్గంధం వెదజల్లి వివిధ రకాల జ్వరాలు ప్రబలడానికి కారణమవుతోందనే వాదన వినిపిస్తోంది.

ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం : శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

జిల్లాలోని పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రభుత్వం సైతం ఈ నెల 5వ తేదీ నుంచి పచ్చదనం-స్వచ్ఛదనం వంటి కార్యమాన్ని చేపట్టాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రావాల్సి ఉంది. రాగానే వాటికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన పల్లెలను స్వచ్ఛతగా మారుస్తాం.

ప్రజా సంఘాల కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలో గురువారం ప్రజా సంఘాల కార్యాలయాన్ని టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారిని సమీకరించి ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడానికి కార్యాలయం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. గిరిజనులు, కార్మికులు, విద్యార్థులు కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆశన్న, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, మండల అధ్యక్ష కార్యదర్శులు మడావి నాగోరావ్, కనక మల్కు, నాయకులు ఈశ్వర్, కోవ సునీల్, సీఐటీయూ నాయకులు లింగాల చిన్నన్న, గంగన్న, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నాబావుసాఠె 104వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



లోకేశ్వరం

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అన్నాబావుసాఠె అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. గురువారం ఆయన 104వ జయంతి ఉత్సవాలను అన్నాబావుసాఠె ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని అన్నాబావుసాఠె చౌక్‌లో గల విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్నాబావుసాఠె ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన రచనలతో దేశంతో పాటు విదేశాల్లో కూడా పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు. జయంతి రోజున గుర్తించకుండా ఆయన ఆశయ సాధన దిశగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నాబావుసాఠె అసోసియేషన్ అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే, మాతంగ్ సమాజ్ సభ్యులు వాసుదేవ్, సదాశివ్ జాదవ్, శోభతాయి తుల్జాపూర్, యూనుస్ అక్బానీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండలంలోని పుస్పూర్ గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠె 104వ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అన్నాబావు సాఠె అసోసియేషన్ నియోజకవర్గ సభ్యులు బండి ప్రశాంత్ మాట్లాడుతూ అన్నాబావుసాఠె ప్రపంచంలోనే గొప్ప సాహితీవేత్త అని ప్రశంసించాడు. ఆయన రచనలు దేశ విదేశాల్లో మంచి ప్రజాదరణ పొందాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి శ్రమించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు బండి సాయినాథ్, బండి సాయన్న, సాయన్న, అర్లకొండ సాయన్న, దేవన్న, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

సీడీపీఓపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-నిర్మల్

అక్రమాలకు పాల్పడుతున్న ఖానాపూర్ సీడీపీఓపై చర్య తీసుకోవాలని గురువారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు బొమ్మెన సురేష్, దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు. రెండు నెలలుగా సీడీపీఓపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో 5 నుండి కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి పాల్గొన్నారు.

మానవసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-నస్పూర్



ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీరాంపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మానవసేవ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న రూ.12వేలు కాకుండా నెలకు రూ.10వేలు ఇవ్వాలని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని తెలిపారు. ఫైనాన్స్‌లు కట్టలేక కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన 58 మంది ఆటో కార్మిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఇచ్చి ఆటో డ్రైవర్ల పొట్ట మీద కొట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కారిక్రమంలో శ్రీరాంపూర్ ఆటో యూనియన్ కార్మికులు గుండ్ల దామోదర్, బానోత్ రాజు, ఈర్ల సది, రాజలింగు, కుంభం మల్లేష్, బుర్ర చంద్రశేఖర్, చిప్పకుర్తి తిరుపతి, గంగన్న, కుమార్ విజయ్, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం వైఖరిపై నిరసన
- మహిళలకు క్షమాపణ చెప్పాలి : మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మహిళల కోసం పథకాలు ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ మహిళలను అసెంబ్లీ సాక్షిగా కించపరిచేలా మాట్లాడడం సిగ్గు చేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి కుమురంభీం చౌక్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం అక్కడ రోడ్డుపై బైటాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. అనంతరం సీఎం ఫొటోతో ఉన్న ఫ్లకార్డులను దహనం చేసే యత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకోవడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. అనంతరం అక్కడి నుంచి పార్టీ కార్యాలయానికి తిరిగి వెళ్తు బాబుజగ్జీరాం చౌక్ వద్ద బైటాయించారు. పోలీసులు వారిని సముదాయించడంతో అక్కడి నుండి పార్టీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రరెడ్డి, సునీతను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. మహిళలను గౌరవించాల్సిన సభలో అగౌరవ పరిచేలా సీఎం వ్యవహరించారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు యావత్ తెలంగాణ మహిళలను కించపరిచేలా ఉన్నాయన్నారు. వెంటనే సీఎం తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటూ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్లు పవన్ నాయక్, ప్రకాష్, నాయకులు రోకండ్ల రమేష్, సాజిదొద్దిన్, యూనీస్ అక్బానీ, నారాయణ, ప్రహ్లాద్, శివకుమార్, మహిళ నాయకురాళ్లు స్వరూప, మమత, కస్తాల ప్రేమల, సురేఖ పాల్గొన్నారు.



తాంసి

తాంసి : అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మహిళ మాజీ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ గురువారం భీంపూర్, తాంసి మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ కార్యదర్శి గంధం రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన హుందాకు తగ్గట్టు మాట్లాడాలి కానీ ఒక మాజీ మహిళ మంత్రి అని కూడా చూడకుండా వ్యక్తిగత దూషణలతో పాటు కించపరిచే విధంగా మాట్లాడడం మంచిది కాదన్నారు. వెంటనే మహిళలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, లేనియెడల అసెంబ్లీ ముట్టడించడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. తాంసి ఎస్ఐ శివరాం దిష్టిబొమ్మ దగ్ధాన్ని తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌రెడ్డి, నాగయ్య, సుధాకర్, గోవర్ధన్‌రెడ్డి, రఘు, మహేందర్, అశోక్, కాంతారెడ్డి, భగవాన్లు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

బడి వయస్సు గల ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-వేమనపల్లి

చదువుకునే వయస్సు గల ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శాఖా గ్రంథాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు పనితీరు, కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పించిందన్నారు. బడి వయస్సు గల పిల్లలు పాఠశాలలకు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉపాధ్యాయురాలు అనుమతి లేకుండా గైర్హాజరు అయినందున షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించి వ్యవసాయ భూములకు సంబంధించి వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తుల పరిశీలన తీరును పరిశీలించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హత గల లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, పరిసరాలు, రిజిస్టర్లు పరిశీలించారు. శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులకు, విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు, ఇతర మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నీల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొబ్బల శ్రీధర్‌రెడ్డి, రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను గురువారం ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియ సందర్శించారు. ముందుగా కళాశాల సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీఐ క్యాడర్ స్ట్రెంత్, ఖాళీల స్థానం, పరీక్షల విధానం, పీఎంకేవివై తదితర స్కీమ్ అమలును పరిశీలించారు. డ్రాపౌట్ రేట్లు, ఐటీఐతో పారిశ్రామిక కనెక్టివిటీ, ప్లేస్‌మెంట్లు, ట్రైనీలకు అప్రెంటిస్‌షిప్ అందించడం గురించి కళాశాల ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్‌లను పరిశీలించారు. తరగతి గదులలో తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. శిక్షణ కోర్సుకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరుగుతున్న ఏటీసీ నిర్మాణ పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువులు తీసుకోవడంతోపాటు తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్‌పి కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, మండల సూపర్వైజర్ ఎం.శంకరమ్మ, అంగన్వాడీ టీచర్ శ్యామల, ఆశా వర్కర్లు నిర్మల, లక్ష్మి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | 02 ఆగస్టు, 2024 | www.navatelangana.com

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తమ కుటుంబాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ జలంధర్ అన్నారు. గురువారం పిట్ట బొంగరం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కేస్లాపూర్ గ్రామంలో డ్రై డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు నీళ్ళు, పిచ్చి మొక్కలు, డ్రైనేజీలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీళ్ల, పిచ్చి మొక్కలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అపరిశుభ్రత వల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు విజృంభిస్తున్నాయని పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కడెం



సైబర్ నేరాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని, ఎల్‌డీఎం రాంగోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం మధ్యాహ్నం సైబర్ నేరాల పట్ల రైతులను ఎలా అప్రమత్తం చేయాలి అనే విషయాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతు రుణమాఫీ నేపథ్యంలో ఖాతాదారుల బ్యాంకు అకౌంటు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లకుండా రైతులకు సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ అవగాహన కల్పించాలని, ఎల్‌డీఎం రామ్‌గోపాల్ సూచించారు. అలాగే బ్యాంకు ఖాతాలు హ్యాక్ కాకుండా రైతులకు అప్రమత్తం చేస్తూ వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ సంతోష్, టీజీబీ మేనేజర్ నరేష్, వీబీఎస్ ఏరియా కోఆర్డినేటర్ ప్రదీప్, సీసీ గంగాధర్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం

నవతెలంగాణ-ఖానాపూర్

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని నాలుగో వార్డ్ కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ అన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-6 నెలల వరకు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు అంగన్‌వాడి కేంద్రాల్లో ఉంటాయని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గంధ్యాల చంద్రాణి, ఆయా, గర్భిణులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

కనక లక్కేరావ్ ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని తుమ్మగూడ గ్రామంలో మాజీ ఏటిడబ్ల్యూఏసీ ఐటీడీఏ ఉట్నూర్ చైర్మెన్ కనక లక్కేరావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఇంద్రవెల్లి బీజేపీ మండలాధ్యక్షుడు అరెల్లి రాజలింగం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆడప చంపత్ రావు, మండల నాయకులు మారుతి, దేవ్ పూజ కేస్లాపూర్ ఆలయ చైర్మెన్ తుకారాం, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు రాధిక రాథోడ్, సంజయ్ నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన సతీష్‌రావ్ సతీమణి శస్త్ర చికిత్స చేయించుకుంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. అనంతరం పద్మావతి నగర్‌లోని న్యాయవాది ఖదీర్, షేక్ వకీల్, అంగడి బజార్‌లో నివాసం ఉంటున్న హఫీజ్, సుభాష్ నగర్‌కు చెందిన మాజీ వార్డు సభ్యులు ఇంద్ర, రాధాలను పరామర్శించారు. గోసంపల్లె గ్రామానికి చెందిన గంగవ్వ రెండు రోజుల కింద పాము కాటుకు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల ఆర్మూర్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన మంత్ర రాజ్యం నరేష్ కుటుంబ సభ్యులను, అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నగేష్‌ను పరామర్శించారు. మస్కాపూర్‌లోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుప్పాల గజేందర్, తల్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అన్నాభావు సాఠే ఆశయ సాధనకు కృషి



నవతెలంగాణ-నార్నూర్

అన్నాభావు సాఠే ఆశయ సాధనకు కృషి చేయాలని దళిత సంఘం జిల్లా నాయకులు మోటేరావ్ అనిల్ అన్నారు. అన్నాభావు సాఠే 104వ జయంతి సందర్భంగా గురువారం గాదిగూడ మండలంలోని మేడిగూడ గ్రామంలో సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తాడిహత్నూర్ గ్రామంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్నాభావు సాఠే సమాజం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బన్నరే అమృత్, విజయ్, బలరాం, సంజీవ్, కిషన్, ఉత్తం, సిద్దార్థ్, సతీష్, కెర్బా, ఆకాశ్, మనోహర్, సుదాం, తాడిహత్నూర్ గ్రామపెద్దలు ఎస్ పండరి, మాజీ ఉపసర్పంచ్ విష్ణు, సూరజ్, విద్యారాణి, సుభాష్, పరమేశ్వర్, వైజునాథ్, భాస్కర్, వామన్‌రావ్, తానాజీ, యూత్ సభ్యులు గోపాల్, రవీందర్, శుభం ఉన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం



నవతెలంగాణ-తలమడుగు

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం మండలంలోని సుంకిడి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ అధికారప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ వెంకటేష్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తోటి ఎమ్మెల్యే మహిళలను చూడకుండా కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే సీఎం మహిళలపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఆశన్న యాదవ్, ప్రమోద్, చంద్రకాంత్, అబ్దుల్లా, సంతోష్, జనార్దన్, వామన్, రామ్‌కిషన్, పల్లవి, రాంబాయి, నర్సింలు, రమాకాంత్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఐటీడీఏ పీఓ ఆగ్రహం



- మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు
- తరగతి గదిలో పని చేయని ఫ్యాన్లు
- ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు
- విద్యార్థులకు పాఠాలు చెప్పిన పీఓ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని పిట్టబొంగరం పీహెచ్‌సీతో పాటు ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా గురువారం సందర్శించారు. సీహెచ్‌సీలో పలు మందులు, డ్యూటీ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. జ్యోత్స్న అనే స్టాఫ్ నర్స్, డాక్టర్ గైర్హాజరు కావడం తో షోకాజ్ నోటీసులను జారీ చేశారు. అక్కడి నుంచి ఆశ్రమ పాఠశాలకు వెళ్తుండగా రాజేశ్వర్, మహేష్, శ్రీనివాస్ ముగ్గురు విద్యార్థులు ఆస్పత్రికి వెళ్తుండగా మీతోని ఏఎన్ఎం రాలేదా అని అడిగారు. ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది డ్యూటీ రిజిస్టర్‌ను తనిఖీ చేయగా వసంత్ అనే ఉపాధ్యాయుడు ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు కావడంతో ప్రధానోపాధ్యాయుడు లాల్ శావ్, మరో ఉపాధ్యాయునికి షోకాజ్ నోటీసును జారీ చేశారు. 4వ, 10వ తరగతిలోకి వెళ్లి సైన్స్ పాఠాలు బోధించారు. సైన్స్‌పై కొన్ని ప్రశ్నలను అడిగారు. తరగతి గదుల్లో పరిశుభ్రత లేక పోవడం, ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు పనిచేయక పోవడంతో హెడ్ మాస్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వంటగదిని పరిశీలించారు. ఉడకని అన్నం, మెనూ ప్రకారం భోజనం ఎందుకు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఆశ్రమ వసతి గృహంలో ఏది సవ్యంగా లేక పోవడంతో తీరు మారక పోతే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. రేపటిలోగా తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు మరమ్మత్తులు చేయించి, తనకు సమాచారం అందించాలని హెచ్ఎంను ఆదేశించారు.

తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తెలంగాణ రైతాంగ పోరాటంలో కాచం కృష్ణమూర్తి కీలక పాత్ర పోషించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లంక రాఘవులు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాచం కృష్ణమూర్తి తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు. ఆనాడు తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతున్న రోజుల్లో నల్గొండ జిల్లాలో అంతర్భాగంగా ఉన్నటువంటి జనగాం తాలూకా దేవరుప్పల మండలం నిర్మల గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించారన్నారు. కాచం కృష్ణమూర్తి బాల్యం నుంచే పోరాటాలను ఎంచుకున్న ఆయన ఎన్నడూ వెనుతిరిగి చూడలేదన్నారు. పేదల తెలంగాణ పల్లెకి విస్తృతంగా తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనేక గ్రామాల ప్రజల్ని చైతన్యవంతం చేశాడన్నారు. సీపీఐ(ఎం)లో నాయకుడిగా పనిచేసి రైతులు, కూలీల కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఆశన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఎస్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, అరిఫా, నాయకులు సంతోష్, లక్ష్మి పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ-తాంసి

రైతులను అన్ని విధాల ఆదుకునేది, రైతుల సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ మండల శ్రేణులు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందర రెండో దఫా లక్ష యాభై వేల రూపాయల రుణమాఫీ సందర్భంగా రైతులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎడ్ల బండిపై గ్రామ కూడలిలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పే ప్రభుత్వం కాదన్నారు. గతంలో కూడా వైఎస్సార్ రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారంటీల వాగ్దానం చేయడంలో భాగంగా మాట ఇచ్చిన ప్రకారం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆగస్టు నెలలో రైతుల రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ రుణమాఫీతో రైతులు ఆర్థికంగా బలోపేతమైతారని తమ వ్యవసాయాన్ని తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ, సంతోష్, శ్రీధర్‌రెడ్డి, రామన్న యాదవ్, నరేష్, గంగారెడ్డి, రాకేష్, వెంకన్న ధనుంజయ్, హనుమాన్లు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రోత్ మానిటరింగ్ వీక్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రతి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రోత్ మానిటరింగ్ వీక్ నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ తెలిపారు. మొదటి రోజు పట్టణంలోని వార్డు నెంబర్ 27లోని బడాతలబ్‌లో అంగన్‌వాడీ కేంద్రం 5ను గురువారం సందర్శించారు. ఇక్కడ పిల్లల బరువు, ఎత్తు, పోషకాహారం అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం కమిషనర్‌ను సన్మానించారు. అనంతరం కాలనీలో జూట్ బ్యాగుల తయారీ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులు వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా వారం రోజులు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. పట్టణంలో 122 కేంద్రాలున్నాయని వార్డు అధికారులు, మెప్మా ఆర్పీల ద్వారా వారి స్థితిగతులను తెలుసుకుంటామన్నారు. లోపం ఉన్న వారిని గుర్తించి రిమ్స్‌లోని న్యూట్రిషన్ వార్డులో సంపూర్ణ పోషకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శైలజ, వార్డు ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, ఆర్పీలు సుజాత, అంగన్‌వాడీ టీచర్ భూదేవి పాల్గొన్నారు.

డీగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ గ్రామాభివృద్ధి సంఘం నాయకులు, పలువురు కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటర్ పూర్తి అయినా ప్రతి విద్యార్థి అడ్మిషన్ చేసుకోవాలని సూచించారు. ముథోల్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సమీపంలో ఖాళీగా ఉన్న పాత గిరిజన గురుకుల బాలికల భవనంలో అన్ని వసతులు ఉన్నట్టు వారు తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉన్నదని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంకేమైనా ఇబ్బందులు ఉంటే వాటి తక్షణమే పరిష్కారానికి ముథోల్ సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్, గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షులు నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్, నాయకులు తాటివార్ రమేష్, దశరత్, భాస్కరోళ్ల లవణ్, మనోరంజన్, సంఘం సభ్యులు పండరి, గోపాల్, సాయినాథ్, గంగాధర్, విఠల్, లింగన్న, రమేష్, సురేష్, మనోహర్, పండరి, పోశెట్టి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



జాతీయ భాష హిందీ సేవ చేయడం అభినందనీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వృత్తి ధర్మంలో భాగంగా జాతీయ భాష అయిన హిందీ సేవ చేయడం హిందీ పండిట్‌గా సేవలు అందించడం అభినందియమని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని హిందీ హైస్కూల్లో గల పాఠశాల సముదాయ పరిధిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన హిందీ స్కూల్ అసిస్టెంట్ రాజును హిందీ భాష సేవా సమితి తరపున ఘనంగా సన్మానించారు. జాతీయ భాష హిందీ సేవలో 37 సంవత్సరాలు విద్యార్థులకు హిందీ నేర్పడం చాలా గొప్ప విషయమని అన్నారు. హిందీ పండితులందరూ జాతీయ భాషను విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ హైస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, హిందీ భాష సేవా సమితి ఉపాధ్యక్షులు రవి జాబడే, డీఆర్పీ వినాయక్, హిందీ స్కూల్ అసిస్టెంట్లు అశోక్ కానిందే, రథం చంద్రశేఖర్, శ్రీనివాస్, జనార్దన్, శ్రీహరి, సతీష్, శారద, రేఖ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-నేరడిగొండ

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ సద్దాం అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని తెలుసుకొని గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. అంతేకాకుండా డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా, డాక్టర్ సద్దాం మాట్లాడుతూ పీచర గ్రామంలో రెండు రోజుల నుంచి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించామని అన్నారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో దోమలు నిల్వ ఉండకుండా వాడి పరేసినా కొబ్బరి బొండాలు, టైర్లు పాడైపోయిన డ్రమ్ములు పగిలిపోయిన చిన్న చిన్న వస్తువులు వాటిలో వర్షపు నీరు నిండి దోమలు వ్యాప్తి చెందడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందుకొరకు ప్రతి వారంలో ఒకసారి నీటిని ఇల్లు చుట్టూ నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సాయన్న పాల్గొన్నారు.

నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన భగవాండ్లు



నవతెలంగాణ-బేల

ప్రభుత్వ జూనియర్ కళాశాల బేల ప్రిన్సిపాల్‌గా భగవాండ్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సూరప్రకాష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర)ఆదిలాబాద్‌కు ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను శాలువాలతో సన్మానించారు.

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



నవతెలంగాణ-కుభీర్

మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని డీఆర్డీఓ విజయలక్ష్మీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ముందర వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పార్డి(బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించి వాటి బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ మాట్లాడారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రయివేట్ స్థలాలో పూర్తి స్థాయిలో మొక్కలు నాటించేలా చూడాలని అన్నారు. అదే విధంగా వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చుట్టూ ప్రక్కల, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని తెలిపారు. గ్రామంలో ఎక్కడ కూడా చెత్త చెదారం కనిపించకుండా, చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ సింగ్, తహసీల్దార్ సోము, ఐకేపీ ఏపీఎం రమేష్, ఉపాధిహామీ ఏపీఓ హరిలాల్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ పిల్డ్ అస్టెంట్‌లు ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

నవతెలంగాణ-నిర్మల్

విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ సమంజసమేనని, ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారితాత్మకమని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. పేదలకు న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యేశమని, ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాలని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో కోట్లాది మంది దళితుల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగిన 3 దశాబ్దాల పోరాటాలు ఫలించిందని అన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

వరద నీటిలో ఎఫ్ఆర్ఓ కార్యాలయం

• ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

నవతెలంగాణ-బెజ్జూర్



మండల కేంద్రంలోని ఎఫ్ఆర్ఓ కార్యాలయాన్ని వరద చుట్టు ముట్టాయి. ఇతర పనులకు ఆ కార్యాలయానికి వెళ్లిన వారు ఇబ్బందులు పడ్డారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి చుట్టూ వరద నీరు చేరటంతో చెరువును తలపిస్తోంది. దీంతో ఫారెస్ట్ సిబ్బంది ప్రజలు కార్యాలయానికి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వరద నీటిని దాటి కార్యాలయానికి వెళ్ళలేని పరిస్థితి ఉంది. ఈ విషయమై బెజ్జూరు గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారంను సంప్రదించగా, ఫారెస్ట్ కార్యాలయం చెట్టు నీరు చేరింది వాస్తవమేనని తొలగిస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్ఐ కొమురయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలని, మానవాళి జీవనానికి మొక్కలు ఎంతో ప్రాముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు ప్రభాకర్, సర్కార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంపద వనాల్లో మొక్కలు పెంచాలి

• ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంపద వనాల ద్వారా కేటాయించబడిన మొక్కలను బాగా పెరిగేలా చూడాలని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం పరిధిలోగల పాడిబండ గ్రామపంచాయతీ వట్టివాగు వద్ద చేపట్టిన సంపద వనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు సంపద వనాలను పెంచాలన్నారు. నిర్ణయించిన మొక్కలను నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఇటువంటివి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం పరిశీలన...

జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయానికి ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, ఆసిఫాబాద్ ఎంపీడీఓ శ్రీనివాస్, డీటీ పోచయ్య, ఏపీఓ చంద్రశేఖర్, ఐడీసీ జేఈ శశిధర్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని గోండ్వాన కోయ సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి మధూకర్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం చిన్నన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించాలని, రాజ్యాంగ బద్ధంగా చట్టం చేయాలని, దాని కోసం ఎంతవరకైన పోరాడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఆత్రం సిద్ధూ, ఆలం బాలయ్య, రవికుమార్, భగవాన్, మల్లేష్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరుస్తూ అసెంబ్లీలో మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక ఎన్టీఆర్‌చౌక్‌లో కొద్దిసేపు రాస్తారోకో చేపట్టిన అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైతులు, నిరుద్యోగులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు ఆందోళనలు చేస్తుంటే ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి ముఖ్యమంత్రి పదవి హుందాతనాన్ని కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, నాయకులు సీపీ రాజ్‌కుమార్, ఆవుల రాజ్‌కుమార్, ముస్తాఫిజ్, ఓదేలు, మీనాజ్, సలీం, నక్క మనోహర్, లలిత, వరలక్ష్మి కమల, రమాదేవి, లావణ్య పాల్గొన్నారు.

మొక్కలకు నీరందించేలా చర్యలు

నవతెలంగాణ-కెరమెరి

నాటిన మొక్కలకు నీరందించేందుకు చర్యలు చేపడతామని ఎంపీడీవో అంజిత్ పాషా అన్నారు. గురువారం మండలంలోని జోడేఘాట్ గ్రామాన్ని సందర్శించారు. మొక్కలు పెంచడానికి గల నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు పెంచడానికి అనువైన ప్రదేశాల వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. నాటిన మొక్కలకు వర్షాకాలం అనంతరం నీటి సమస్య తీవ్రంగా ఏర్పడుతుందని గ్రామస్తులు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సమీపంలోని బావిలో మోటార్ అమర్చి పైపుల ద్వారా నీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మల్లయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, గ్రామ పటేల్ పెందూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్ నియోజకవర్గాన్ని మహారాష్ట్రలో కలపాలని అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ కో కన్వీనర్ అంబాల ఓదేలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలే తప్ప మహారాష్ట్రలో కలిపినా మాకు అభ్యంతరం లేదని మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తులు షురూ..

• సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తుల స్వీకరణ
• జనవరి 18, 2025న ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-కాగజ్‌నగర్

2025-26 విద్యాసంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయాలలో ప్రవేశానికి గాను నవోదయ విద్యాలయ సమితి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ కూడా ప్రారంభమైంది. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంది. దేశంలోనే అత్యున్నత విద్యను అందించే జవహర్ నవోదయ విద్యాలయాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను విద్యాలయ సమితి నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి సమితి ప్రతీ ఏటా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. దీనికి సంబంధించి ముందుగానే విద్యాలయ సమితి నోటిఫికేషన్ జారీ చేస్తుంది. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ కాగా, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయం కాగజ్‌నగర్‌లో ఉంది. ఈ విద్యాలయంలో ఆరో తరగతిలో 80 సీట్లకు గాను ప్రతీ ఏటా నిర్వహించే ప్రవేశపరీక్షకు పోటీ అధికంగా ఉంటోంది. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశపరీక్షను 2025, జనవరి 18న నిర్వహించనున్నారు. ఇందుకు గాను ఈ ఏడాది సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్ ద్వారానే చేపట్టాల్సి ఉంటుంది.

దరఖాస్తుదారులకు ఉండాల్సిన అర్హతలివే

కాగా ఆరో తరగతిలో ప్రవేశానికి నవోదయ విద్యాలయ సమితి నిర్వహించే ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు పలు అర్హతలు కలిగి ఉండాలి. 2024-25 విద్యాసంవత్సరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతూ ఉండాలి. మూడు మరియు నాలుగో తరగతులు కూడా ఇదే ఉమ్మడి జిల్లాలో చదివి ఉత్తీర్ణులై ఉండాలి. 01-05-2013 నుండి 31-07-2015 మధ్యలో విద్యార్థులు జన్మించి ఉండాలి.



కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ విద్యాలయం

రిజర్వేషన్ విధానం

మొత్తం సీట్లలో 75 శాతం సీట్లను రూరల్ ప్రాంత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కేటాయిస్తారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ ఉంటుంది. బాలికలకు మొత్తం సీట్లలో 1/3 వంతు సీట్లు కేటాయిస్తారు.

తగ్గుతూ, పెరుగుతున్న దరఖాస్తులు

కొన్నేళ్ల క్రితం జవహర్ నవోదయ విద్యాలయాలలో మాన్యువల్ పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉండేది. తర్వాత ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అప్పటి నుండి దరఖాస్తుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. 2020-21 విద్యా సంవత్సరం నుండి చూస్తే దరఖాస్తుల సంఖ్య తగ్గుతూ, పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణం మారుమూల ప్రాంతాల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆన్‌లైన్ ప్రక్రియ పట్ల అవగాహన లేకపోవడం, రాష్ట్రంలో ఇబ్బడిముబ్బడిగా గురుకులాల సంఖ్య పెరగడంతో జవహర్ నవోదయ విద్యాలయ దరఖాస్తులపై ప్రభావం పడుతోందని చెప్పవచ్చు. గత ఐదేళ్లలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నవోదయకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఈ విధంగా ఉంది.

సంవత్సరం	దరఖాస్తులసంఖ్య
2020-21	5,042
2021-22	2,972
2022-23	6,147
2023-24	5,920
2024-25	4,458

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

కె పార్వతి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్



'2025-26 విద్యాసంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించి దరఖాస్తు చేసుకోవాలి. అత్యున్నత మెరుగైన విద్యను అందించడంలో నవోదయ విద్యాలయాలు ముందంజలో ఉన్నాయి. కాబట్టి ఈ విద్యాలయాలలో సీటు వస్తే విద్యార్థుల భవిష్యత్తుకు డోకా ఉండదు. కాబట్టి అర్హులైన ప్రతి విద్యార్థి తండ్రి దరఖాస్తుకు ముందుకు రావాలి.'

బాల కార్మిక వ్యవస్థ లేకుండా చేయాలి

• ఆసిఫాబాద్ ఎస్పీ డివి శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ లేకుండా చేయాలని ఎస్పీ డివి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ 10 ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10 ద్వారా జిల్లాలో 61 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందన్నారు. తప్పిపోయిన పిల్లలతో పాటుగా, బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు, అక్రమ రవాణాకు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. జులై 1న మొదలై 31 జులై వరకు 61 మంది బాల కార్మికులను రిస్క్ చేయడం జరిగిందని, వీరిలో ఆసిఫాబాద్ డివిజన్ నుంచి 36 మంది, కాగజ్‌నగర్ డివిజన్ 25 మంది పిల్లలను రిస్క్ చేసినట్టు తెలియజేశారు. 2 టీం లు ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ 61 మంది బాల కార్మికులను రిస్క్ చేయడం గొప్ప విషయమని తెలియజేశారు. ఇది ప్రత్యేకమైన కార్యక్రమం కాదని నిరంతరం కొనసాగుతూ ఉండాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేష్, ఎస్బీ సీఐ రానా ప్రతాప్, డీసీఆర్బీ సీఐ రమేష్, అడ్మిన్ ఆర్ఐ పెద్దయ్య, ఆపరేషన్ ముష్కాన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంపై నుంచి పడిన కూలికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-బెజ్జూర్



కరెంట్ పోల్ నుండి కింద పడి తాత్కాలిక కూలికి గాయాలైన సంఘటన బెజ్జూర్ మండలం సోమిని గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని కృష్ణపల్లి గ్రామానికి చెందిన నికాదీ రమేష్, అనే వ్యక్తి విద్యుత్ శాఖలో తాత్కాలిక కూలిగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని సోమిని గ్రామంలో కరెంటు లేకపోవడంతో, గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించడంతో, విద్యు శాఖ జూనియర్ లైన్ మెన్ శంకర్ ఆదేశాల మేరకు, గురువారం ఉదయం సోమిని గ్రామానికి గ్రామానికి విద్యుత్ శాఖ తాత్కాలిక కూలి రమేష్ కరెంటు పునరుద్ధరణ కోసం వెళ్లి, కరెంటు పోల్ ఎక్కడంతో ప్రమాదవశాత్తు పడి ఎముకలు విరిగిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-దహెగాం

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఏ ఎన్ ఎం శాంత అన్నారు. గురువారం మండలం లోని అమర్ గొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ అంజలి అంగన్‌వాడీ కార్యకర్త వజ్రమ్మ ఆశ కార్యకర్త తులసి, మల్లక్క పాల్గొన్నారు.



మౌలిక వసతులు కల్పించాలి



నవతెలంగాణ-తిర్యాణి

గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా నాయకుడు గెడం సుభాష్ అన్నారు. గురువారం గోలేటి జీఎంను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపరితల బొగ్గు గనులలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధితో పాటు గిరిజన గూడాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మండలంలో సరైన ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసులు పొందలేకపోతున్నారన్నారు. స్థానికేతరులకు ఉపరితల బొగ్గు గనుల్లో అవకాశాలు ఇస్తున్నారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని జీవో తీసుకొచ్చిందన్నారు. ఐదవ షెడ్యూల్ హక్కుల పరిరక్షణ జరగాలంటే ఆదివాసీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, నైపుణ్యం లేని వారికి తగిన శిక్షణ ఇచ్చి వారికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణతో మాదిగ ఉపకులాలకు న్యాయం

చింతలమానేపల్లి : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోగర్ల పోచయ్య ఆధ్వర్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకులు పేల్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోగుర్ల పోచయ్య మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుంచి ఎంతగానో పోరాడి అసువులు బాషారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నందిపేట రామయ్య, నాయకులు ఇప్ప శ్రీనివాస్, ఇప్ప శంకర్, గోలేటి శంకర్ తదితరులు ఉన్నారు.

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య



నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రానికి చెందిన బండ మల్లేష్(33), ఇటీవల అనుమనస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో సొంత భార్య ప్రియుడితో కలిసి భర్త మల్లేష్‌ను హత్య చేసినట్లు నేరం అంగీకరించారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకు గురువారం రూరల్ సీఐ అల్లం రాంబాబు విలేకరుల ముందు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దహెగాంకు చెందిన మల్లేష్‌తో ఎల్లూర్ గ్రామానికి చెందిన చెనవేణి బాపు, భీమక్కల కూతురు మంజుల అలియాస్ సుజాత(30)కి 13 సంవత్సరాలక్రితం పెళ్లయింది. 6 సంవత్సరాల క్రితం సుజాత అదే గ్రామానికి చెందిన గుర్ల రాజు(23)తో అక్రమ సంబంధం ఏర్పరుచుకుంది. గత సంవత్సరం మల్లేష్‌కు విషయం తెలియడంతో గొడవపడి కొంత కాలం పాటు దూరంగా ఉన్నారు. 4 నెలల క్రితం సుజాత తల్లిదండ్రులు మధ్యవర్తి ద్వారా మల్లేష్‌తో మాట్లాడి ఇద్దరిని ఒక్కటి చేశారు. అయినా సుజాత తీరులో మార్పు రాకపోవడంతో తరుచు గొడవలు జరిగేవి. ఈ క్రమంలో సుజాత, ప్రియుడు రాజుతో కలిసి మల్లేష్ అడ్డు తొలగించుకోవాలనుకున్నారు. ఈ నెల 25న సుజాత రాజు ప్రోత్సాహంతో మల్లేష్ గొంతు పిసికింది. దీంతో మల్లేష్ అన్న, సోదరి కరీంనగర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యం అందించి ఇంటికి తీసుకొని వచ్చారు. 28న ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంచిర్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

బెజ్జూర్ ఎఫ్ఆర్ఓగా లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా బి లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బెజ్జూర్‌లో ఎఫ్ఆర్ఓగా పనిచేసిన దయాకర్ రావు మంచిర్యాల జిల్లా కృష్ణపెల్లి రేంజ్ అధికారిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బి లక్ష్మి నారాయణ పదవి బాధ్యతలు స్వీకరించారు. బెజ్జూర్ రేంజ్ పరిధిలోని అడవుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బెజ్జూర్ రేంజ్ సిబ్బంది శాలువాలు పూలమాలతో సన్మానించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్ఓ దయాకర్‌రావును షాలువా, పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు శ్రీనివాస్, బీట్ అధికారులు అనిత, వెంకటేష్ పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-వాంకిడి

మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ రియాజ్ అలీని గురువారం తాజా మాజీ సర్పంచ్‌లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ సోయం భీంరావు, సింగిల్‌విండో డైరెక్టర్ కొట్నాకే నేతాజీ, బంబారా మాజీ సర్పంచ్ అయూబ్, మాజీ సర్పంచ్ తుకారాం, మాజీ ఉప సర్పంచ్ హిమామ్, కృష్ణ, చందన్‌షావ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మునావర్ షరీఫ్‌ను కాంగ్రెస్ నాయకులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల వెంకన్న, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కొండు శంకర్, మండల అధ్యక్షుడు లాట్కరి మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు మౌల్కర్ మారుతి, ఉపాధ్యక్షులు శేఖర్, లోడెల్లి ప్రవీణ్, నాయకులు ఇప్ప శ్రీనివాస్, శంకర్, మేకల జనార్ధన్, లింగన్న పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెల రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత బ్యూటీషియన్ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు బ్యాంకు రుణాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మినరసింహం, భారతీయ యువశక్తి ట్రస్టు ప్రతినిధి శంకర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు రుణాలు ఇస్తాయని తెలిపారు. ఇందుకు యువశక్తి ట్రస్టు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. సిర్పూరు పేపర్ మిల్లు సహకారంతో యువశక్తి ట్రస్టు మహిళలకు ఈ శిక్షణ అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి సభ్యురాలు శివాణి, బ్యూటీషియన్ శిక్షణ నిర్వాహకురాలు రవళి పాల్గొన్నారు.



పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీలు అందజేత



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల రేండ్ల గుడ పాఠశాలకు అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మండల ఎంఈఓ విజయకుమార్, వారి సతీమణి గుండ శ్రీలత వారి సోదరులు గుండా మల్లిఖార్జున్, గుండా శ్రీనివాస్‌లు కలిసి పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వహణ కోసం సుమారు రూ.25 వేల విలువగల రెండు ఎల్‌ఈడి టీవీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కిషన్ ఉపాధ్యాములు ఎం మంజుల, సరోజ, రోజా, కృష్ణ, విజయకుమార్ పాల్గొన్నారు.

డాన్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్



మండలంలోని తాళ్లపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన డాన్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యకు విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆ స్కూల్ యాజమాన్యం షిఫ్టింగ్ అనుమతులు లేకుండా, బిల్డింగ్ పనులు పూర్తికాకుండా విద్యార్థులను కూర్చోబెట్టి అధికారులను, పేరెంట్స్‌ను మాయమాటలతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేసినప్పటికీ మళ్లీ అవేమీ పట్టనట్లుగా విద్యార్థులను నిర్మాణ భవనంలో కూర్చోబెట్టి తరగతులు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, ఏఐఎస్బి నాయకులు కుతూబ్ పాల్గొన్నారు.

నేడు సచివాలయం ఎదుట నిరసన దీక్ష



నవతెలంగాణ-జన్నారం

తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రాజధానిలోని సచివాలయం ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధులలో అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు-మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో సహకరించామని తెలిపారు. వాటికి సంబంధించిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల్లో మాజీ సర్పంచ్‌లు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయితీలకు ఒక్కరూపాయి కూడ ఇవ్వలేదన్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమావేశంలో మండల మాజీ సర్పంచులు జయశ్రీ సంతోష్, లావణ్య రాజు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

నవతెలంగాణ-తాండూర్

ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని బెల్లంపల్లి ఆటో యూనియన్ నాయకులు కట్ట రామ్‌కుమార్ తెలిపారు. గురువారం బెల్లంపల్లిలో ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యంతో ఆటో డ్రైవర్లకు ఉపాధి కరువైందని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో రోజులు గడవక పస్తులుండే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించాలని కోరారు. ఆటో కార్మికులకు ఇంటి స్థలంతో పాటు గృహవసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్ ,యాదగిరి, శంకర్, రాములు, శ్రీను పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పలు గ్రామాలలో ఉన్న కొత్త రైతుల నుంచి రైతు బీమాకు వ్యవసాయ అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గురువారం జన్నారంలోని పోన్కల్ రైతు వేదికలో ఏఈఓ త్రిసంధ్య నూతన రైతుల నుండి రైతు బీమాకు దరఖాస్తులు స్వీకరించారు. రైతు రుణమాఫీ కానీ రైతులు గ్రీవెన్స్‌లో దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఆగస్టు 5 లోపు నూతన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు సూచించారు.

ఎంత మంది రుణ విముక్తి పొందుతున్నారు..?

- బ్యాంకు అధికారులను కలిసిన జడ్పీసీఈఓ గణపతి



నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వార రుణమాఫీ పొందుతున్న లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా పరిషత్ సీఈఓ గణపతి అడిగి తెలుసుకున్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణను కలిసి బ్యాంకు మేనేజర్‌ను కలిసి ముందుగా రూ.లక్ష మాఫీ పొందిన రైతుల్లో ఎంత మందికి రుణ విముక్తి కలిగింది. ఇంకా ఎంత మందికి లబ్ధి చేకూరాల్సివుందని అడిగారు. వెయ్యి మందిలో ఇప్పటి వరకు 362 మందికి సంబంధించిన రైతుల ఖాతాలను గుర్తించామని ఈ ప్రక్రియ కొనసాగుతుందని బ్యాంకు అధికారులు సూచించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కుందారం, కిష్టాపూర్, వేలాల గ్రామ పంచాయతీలను సంధర్శించిన ఆయన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాల ద్వార పంపిణీ చేస్తున్న మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న పారిశుధ్య పనుల నిర్వాహణ పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాపు రావు తదితరులు పాల్గొన్నారు..

అడవులే భవిష్యత్తుకు పునాది

నవతెలంగాణ-జన్నారం

అడవులే భవిష్యత్తుకు పునాది అని, వాటి పరిరక్షణ లక్ష్యంగా ఎఫ్‌బీఓలు విధులను నిర్వహించాలని జన్నారం ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్‌ఓ సుష్మారావు సూచించారు. హైదరాబాద్ శివారులోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీకి చెందిన 36 మంది శిక్షణ ఎఫ్‌బీఓలు గురువారం మండలంలోని కవ్వాల్ టైగర్ జోన్‌లోని పలు అటవీ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి అభయారణ్యంలో పెంచుతున్న గడ్డి క్షేత్రాలు, వాటర్ పథకాలు, అడవులు, వన్యప్రాణుల రక్షణ చర్యల గురించి ఆమె వివరించారు.

యూత్ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-జైపూర్

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నందున తనకు అవకాశం ఇవ్వాలని రేగుంట విజయ్ అభ్యర్థించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూత్ అధ్యక్షునిగా పోటీ చేస్తూ ఆన్‌లైన్ ద్వార నామినేషన్ వేసినట్లు వివరించిన ఆయన ఇండియన్ యూత్ కాంగ్రెస్ యాప్ ద్వార ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆగస్టు 5 నుంచి ఓటింగ్ మొదలవుతుందని మండలంలోని ప్రజలు గమనించాలని ఈ సంధర్భంగా కోరారు.

సుప్రీంకోర్టు తీర్పు అమరులకు అంకితం

నవతెలంగాణ-నస్పూర్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడం చారిత్రక విజయమని ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నట్లు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో వర్గీకరణ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. సీసీసీలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేశారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోండ్ర లింగయ్య, కొప్పర్తి రాజం, కొయ్యల కొమురయ్య, సీనియర్ దళిత నాయకుడు ఇరికిల్ల పురుషోత్తం, అందె చంద్రయ్య, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు కడారి రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాతరి కిరణ్, పట్టణ అధ్యక్షుడు అటకాపురం సమ్మయ్య పాల్గొన్నారు.


నస్పూర్‌లో..


కాసిపేటలో..

కాసిపేట : మంద కృష్ణమాదిగ నాయకత్వంలో సాగిన ఎంఆర్పీఎస్ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని ఎంఆర్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సుప్రీం కోర్టులో అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ, నాయకులు దాసరి శంకర్ మాదిగ, లంక లక్ష్మణ్ మాదిగ, దాసరి రాయమల్లు మాదిగ, గొడిసెల కళ్యాణ్ మాదిగ, గొడిసెల అజయ్ మాదిగ, గొడిసెల సురేందర్ మాదిగ, దాసరి సురేందర్ మాదిగ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి



నవతెలంగాణ-దండేపల్లి

ఎన్నో సంవత్సరాలుగా పాఠశాల భవనంలో కొనసాగుతున్న కళాశాల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ 2004 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడిందని 20 సంవత్సరాలు గడుస్తున్నా సొంత భవనం లేక అరకొర వసతుల మధ్య పాఠశాల భవనంలో కొనసాగుతుందని పాలకులు అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారని విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కూడా అందుబాటులో లేవని విద్యార్థులకు కనీస వసతులైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం జీపుల షెడ్లు మొత్తం నీటిమయం అవుతున్నాయని అన్నారు. కళాశాల భవనం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు నాయకులు చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు కళాశాల పరిస్థితిని పరిశీలించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు వరుణ్ సందేశ్, అఖిల్, విద్యార్థులు విష్ణువర్ధన్, శివవర్మ, కృష్ణ, అక్షయ, పవిత్ర, వైష్ణవి, శాన్విత, అర్చన శివాని పాల్గొన్నారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఇన్స్పైర్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి జపాన్-ఇంటర్నేషనల్ సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు ఎంపికైన జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లోని కస్తూరిభా బాలికల విద్యాలయంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యా సింగ్‌ను గురువారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య జిల్లా సైన్స్ అధికారి మధుబాబులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ సైన్స్ ప్రోగ్రాంకు ఎంపికైన విద్యార్థిని విద్యాసింగ్ విద్యార్థులకు ఆదర్శంగా నిలువడం అభినందనీయమని ... కార్యక్రమంలో జపాన్ శాస్త్రవేత్తలతో విజ్ఞాన అంశాలను నేర్చుకొని, ఆవిష్కరణలను పరిశీలించి దేశానికి ఉపయోగకరమైన ఆవిష్కరణలు రూపొందించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలలో జిల్లాకు ఒకరు చొప్పున పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు అంతర్జాతీయ పోటీలకు అవకాశం కలిగిందని, వీరిలో విద్యాసింగ్ 3వ స్థానంలో నిలువడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎ.పి.జె. అబ్దుల్ కలాం జీవితచరిత్ర 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకాన్ని విద్యార్థిని అందజేసి చరిత్రను చదివి అనేక విషయాలు నేర్చుకొని భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థిని విద్యాసింగ్ను రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ సంచాలకులు ఈ.వి. నరసింహారెడ్డి, రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శాఖ సంచాలకులు రమేష్ అభినందించారని, జపాన్-సకురాకు ఎంపికైన విద్యార్థిని నవంబర్ 6 నుండి 10వ తేదీ వరకు జపాన్‌లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిభా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న, ఉపాధ్యాయులు మమత పాల్గొన్నారు.

తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-తాండూర్

తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని బెల్లంపల్లి సీడీపీఓ ఉమాదేవి అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని బూడిదిగడ్డ బస్తీలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. శిశువుకు పాలిచ్చే తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువని తెలిపారు. బాలింతలు శిశువుకు మొదటి గంటలోపు పట్టే ముర్రుపాలు రోగ నిరోధక శక్తి కలిగి ఉంటాయని, శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్‌లు అంగన్‌వాడీ టీచర్లు ఈ నెల 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను జరుపుకోవాలని సూచించారు. గర్భిణీలకు బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ఔన్నత్యం గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో బూడిదగడ్డ 1, 2, 3, 4వ అంగన్‌వాడీ టీచర్లు టీచర్స్ భానుమతి, సంధ్య, ప్రమీల, అనసూయ, సంగీత పాల్గొన్నారు. అదేవిదంగా తాండూర్ సెక్టార్ పరిధిలోని చంద్ర పెల్లిలో గురువారం తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప రాణి, టీచర్ శారద, ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

జన్నారం : అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లులు ముర్రుపాలను తప్పకుండా తాగించాలని లక్షెట్టిపేట సీడీపీఓ రేష్మ సూచించారు. గురువారం మండలంలోని రోటిగూడ గ్రామంలోని బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి బాలింతలకు, గర్భిణీలకు, మహిళలకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ పోషణ్ అభియాన్ లక్ష్మీ, నవలీల పాల్గొన్నారు.



బాలికలను అన్ని రంగాల్లో చైతన్య పరచాలి

నవతెలంగాణ-తాండూర్

బాలికలను విద్యా, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో చైతన్య పరుస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారి తాండూర్ స్పెషల్ ఆఫీసర్ గజానంద్ సూచించారు. గురువారం ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఈ విష్ణు, ఎంఈఓ ప్రభాకర్లతో కలిసి స్థానిక కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థినులకు భోజనం వడ్డించారు. వారితో పాటుసహపంక్తి భోజనం చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన కూరగాయలు పప్పు దినుసులతో భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి సుమన చైతన్య, పెంపుడు సరళ, ఊర్మిళ, అంజలి పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం

- హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. ఈ విషయమై స్థానిక హెచ్‌ఎంఎస్ నాయకులతో కలిసి గురువారం ఎస్టీపీపీ మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం విషయమై చర్చించారు. ఈ సంధర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంఎస్ నాయకులు, సింగరేణి యాజమాన్యం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్మిక సంఘాల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడంలో గత రెండు సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్టీపీసీలో అమలు చేస్తున్న జీతభత్యాలు, అలవెన్సుల చెల్లింపు కాదంటే జీఈఎన్‌సీఓ అమలు చేస్తున్న విధానాన్ని అనుసరిస్తారా అనేది సింగరేణి యాజమాన్యం నిర్ణయించుకోవాలని అన్నారు. ఈ విషయంలో సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో కార్మికుల జీతభత్యాల చెల్లింపుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి లేదంటే ఎస్టీపీపీ ప్రభావిత గ్రామాల వారిని కలుపుకుని ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ, జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి సాయి కృష్ణారెడ్డి, చిప్పకుర్తి సంపత్, సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

తవక్కల్ పాఠశాల ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-మందమర్రి

తవక్కల్ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ ఎండీ అజీజ్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో హైదరాబాదులో ప్లేగు వ్యాధి వచ్చి వేలమంది మరణించారని అప్పుడు అక్కడున్న సైనికులు ఉజ్జయిని మహంకాళి ఆలయం నిర్మించి పూజలు చేయడంతో మరణాలు తగ్గాయని అప్పటి నుంచి ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారికి పూజించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా బోనాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే తవక్కల్ పాఠశాల ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బోనాల ఆవశ్యకత, భారతదేశంలోని పండుగలు విశిష్టత గొప్పతనం గురించి విద్యార్థులకు బోధిస్తున్నామని తెలిపారు. మందమర్రి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఊరేగింపులో విద్యార్థులు రకరకాల వేషాలతో బోనం ఎత్తుకొని పోతరాజు వేషంలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-మంచిర్యాల

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డిపై చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా గురువారం మంచిర్యాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అద్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులూ నిరసన ప్రదర్శన చేపట్టి సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. దివాకర్‌రావు మాట్లాడుతూ అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి మన తెలంగాణ ఆడబిడ్డను కించపరిచేలా మాట్లాడడం చాలా బాధాకరమని, తక్షణమే రేవంతరెడ్డి తన మాటలను వెనక్కి తీసుకుంటు సబితా ఇంద్రారెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

నవతెలంగాణ-దండేపల్లి

గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని దండేపల్లి ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. గురువారం మండలంలోని గుడిరేవు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజల ప్రాణాలకు హానీ తలపెట్టే గంజాయి, కల్తీ కల్లు ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు, యువత పోలీసులతో కలిసి రావాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా చేసిన, విక్రయించిన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఒక్కసారి కేసు నమోదు అయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కూడా రావని భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ పనులను పర్యవేక్షించిన ఎంపీఓ

నవతెలంగాణ-తాండూర్



మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ జి అనిల్ కుమార్ గురువారం మండలంలోని గోపాల్‌నగర్, రెచిని గ్రామ పంచాయితిలను సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. రెచిని గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ ప్రచారం చేయాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. గోపాల్ నగర్ గ్రామ పంచాయతిలోని ప్రగతి పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని రోడ్లపై చెత్త లేకుండా శుభ్రం చేయించాలని, మురికి కాలువలలో పూడిక తీయించాలని, గ్రామంలో ప్లాస్టిక్ చెత్త కనబడకుండా శుభ్రపరసాలని పంచాయితీ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

సీఎం దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-మందమర్రి



అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సభ్యులు, టీబీజీకేస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి



నవతెలంగాణ-నిర్మల్

భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల అన్నారు. గురువారం నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణానికి మొక్కలు చాలా ముఖ్యమని అన్నారు. అందులో భాగంగా నిర్మాణంలో ఉన్న జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంతంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి 200 మొక్కలు నాటడం జరిగిందన్నారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని, భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, ఇన్స్‌పెక్టర్‌లు సైలు, గోపీనాథ్, అశోక్ , సురేందర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మల్లేష్, నవీన్ కుమార్, ఆర్ఐలు రామ్‌నిరంజన్, రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం



నవతెలంగాణ-తాంసి

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని ఎంపీడీఓ గడ్డం మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొన్నారి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణతో కలిసి సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలతో పాటు గ్రోత్ మానిటరింగ్ వీక్ నిర్వస్తున్నామని అంగన్‌వాడీ టీచర్ గడుగు దేవమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పిల్లల బరువు, ఎత్తు, పోషకాహారం అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడారు. పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా వారం రోజులు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. లోపం ఉన్న వారిని గుర్తించి సంపూర్ణ పోషకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో పరీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లింగయ్య, ప్రత్యేకాధికారి వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి గంగన్న, ఆయా రాధ, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

కళా వేదిక అధ్యక్షురాలి నియామకం

నవతెలంగాణ-మంచిర్యాల



తెలంగాణ కళా వేదిక రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలిగా మంచిర్యాలకు చెందిన బత్తుల శారదను తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ కుమార్ నియమించారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో తన ఆట పాటలతో ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు తెలపడంలో ప్రధాన పాత్ర పోషించినదన్నారు. గత ప్రభుత్వం కళాకారులను చిన్న చూపు చూసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కళా కారులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. తెలంగాణ కళా వేదిక సంఘం బలోపేతానికి అహర్నిశలు పని చేస్తానని శారద తెలిపారు. తనకు బాధ్యతలు అప్ప జెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సిబ్బందిపై అనుచితంగా వ్యవహరిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాతరెడ్డి కార్యాలయ సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో తహసీల్దార్ వేధిస్తున్నారని కార్యాలయ 13 మంది రెవెన్యూ సిబ్బంది ముకుమ్మడిగా సామూహికంగా మూడు రోజుల సెలవు పెట్టారు. సెలవు పత్రాన్ని తహసీల్దార్‌కు అందించినట్టు సెలవు పెట్టిన సిబ్బంది మీడియాకు తెలిపారు. తహసీల్దార్ సిబ్బందిపై అనుచితంగా వ్యవహరిస్తున్నారని డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌తో సహా 13 మంది రెవెన్యూ సిబ్బంది. ఇద్దరు ఆర్ఐలు తక్కన్న, లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ నాగోరావ్, జూనియర్ అసిస్టెంట్లు కవిత, లావణ్య, మండల సర్వేయర్ ఉమాజీ సిబ్బంది తహసీల్దార్ వేధింపులు భరించలేక తాము నిరసన వ్యక్తం చేస్తూ సెలవు పెట్టినట్టు తెలిపారు. అయితే దీనిపై తహసీల్దార్ సుజాత రెడ్డిని వివరణ కోరగా తనకు ఎలాంటి సెలవు పత్రం అందలేదని అధికారులతో కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించడంతోనే ఇలా నామీద వ్యక్తిగతంగా అందరూ ఏకమై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తహసీల్దార్ వివరించారు. పబ్లిక్‌కు సర్వీస్ చేయమంటే నా మీద వ్యక్తిగతంగా టార్గెట్ చేసి నన్ను ఒక్కదాన్ని చేసి కొందరు సిబ్బంది సమన్వయం చేస్తూ ఇలా సెలవుల పేరుట కార్యాలయాన్ని ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నించడం సరికాదని అన్నారు.



బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



ప్రభుత్వ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా.బి.హరీష్ రాజ్ సివిల్ సర్జన్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు, విశజ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.ఎస్ అనిత, ఉప వైద్యాధికారి డా.సుధాకర్ నాయక్, ప్రభుత్వ ఆస్పత్రి పర్యవేక్షకులు విశ్వేశ్వర్‌రెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రారంభమైన డీఈఈ సెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డీఈఈ సెట్‌లో అర్హత సాధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు 2024-26 విద్యా సంవత్సరంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో చేరేందుకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. గురువారం పట్టణంలోని డైట్ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఏర్పాటు చేయగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ర్యాంకుల ఆధారంగా ఉమ్మడి జిల్లా నుండి అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం రాగా సిబ్బంది వారి పత్రాలను పరిశీలించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఆరు రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి రోజు 550 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. వెరిఫికేషన్‌కు వచ్చేవారు తమ ఒరిజనల్ హాల్ టికెట్, డీ సెట్ అప్లికేషన్ ఫామ్, ర్యాంకు కార్డు, పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, స్టడీ సర్టిఫికెట్లు, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. మొదటి రోజు 550 మంది అభ్యర్థులకు గాను 436 మంది హాజరై తమ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారని, 114 మంది హాజరుకాలేదని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ భోజన్న, డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

గోండుగూడలో మొక్కలు, వాలీబాల్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని కేకే ఓసీ ప్రభావిత గ్రామంలోని గోండుగూడలో మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ అధ్యక్షతన గ్రామ ప్రజలకు సీఎస్ఆర్ పథకం కింద సుమారు 500 పూలు, పండ్ల మొక్కలను ఉచిత పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్‌ను గ్రామంలోని యువతకు అందించారు. ఈ సందర్భంగా జీఎం ఏ మనోహర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షించే బాధ్యతగా తీసుకున్నప్పుడే అవి వృక్షాలై మన పర్యావరణ సమతుల్యానికి దోహదపడతాయని, రాబోవు భవిష్యత్తు తరాల వారికి మంచి పర్యావరణాన్ని అందించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ బాగం మల్లేష్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్ రమేష్, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్, డీవైపీఎం ఎండీ ఆసిఫ్, పంచాయతీ సెక్రెటరీ శ్వేత, గోండుగూడెం గ్రామ పెద్దలు అచ్యుతరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పండితుల కళ నెరవేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నో ఏండ్లుగా అన్ని అర్హతలు ఉండి గ్రేడ్-2 భాషా పండితులుగా వెట్టిచాకిరి చేస్తున్న భాషా పండితులకి న్యాయం చేస్తూ, పండితులందరికీ ప్రమోషన్లు హిందీ స్కూల్ అసిస్టెంట్లుగా కల్పించి న్యాయం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే, ఉపాధ్యక్షులు రవి జాబాడే కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. గత 22 సంవత్సరాలుగా తమను గ్రేడ్ వన్ హిందీ స్కూల్ అసిస్టెంట్ భాషా పండితులుగా గుర్తించాలని, న్యాయ పోరాటం చేస్తున్న పండితుల పక్షాన నిలబడి వేల మంది పండితులకి ప్రమోషన్లు కల్పించి, న్యాయం చేసినందుకు హిందీ భాష సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పదోన్నతి పొందిన పండిత, పీఈటీ లందరూ ఆగస్టు రెండున ఎల్బీ స్టేడియం హైదరాబాద్‌లో జరిగే ముఖ్యమంత్రి కృతజ్ఞత సభకు అందరూ హాజరై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యావ్యవస్థ పటిష్టానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీఆర్పీ వై.వినాయక్, హిందీ స్కూల్ అసిస్టెంట్లు ఎస్.శంకర్, సతీష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ-సిరికొండ

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడి టీచర్ రాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెండో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతంలా ఉంటాయన్నారు. బిడ్డ ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా నర్సమ్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలో గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి అవమానించాడని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. తెలంగాణ ఆడబిడ్డలకు అవమానించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని సీఎం రేవంత్‌రెడ్డి శవయాత్ర నిర్వహించి, దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాథోడ్ సజన్, ఏలేటి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పండరి, దేవేందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, విశాల్ పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాసిపేట

తపాలా శాఖ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ విక్రం పేర్కొన్నారు. గురువారం కాసిపేట మండలంలోని గట్రావుపల్లిలో పోస్టాఫీసులో పొదుపు ఖాతాలు తెరిచి అందించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్‌పెక్టర్ విక్రం మాట్లాడుతూ మారుమూల గ్రామ ప్రజలకు కూడా తపాలా సేవలు అందించాలనే లక్ష్యంతో గత ఏడాది సోనాపూర్‌లో బ్రాంచ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించామని, డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రజల సౌకర్యార్థం నిర్వహిస్తున్నామన్నారు. గట్రావుపల్లి ప్రజలు కూడా పోస్టల్ పొదుపు ఖాతాలు తెరిచి తమ కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గణపతి పటేల్, అచ్యుత్‌రావు పటేల్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భూమన్న, మెయిల్ ఓవర్సీర్ మధుకర్, దేవాపూర్ సబ్ మాస్టర్ శంకర్, బీపీఎం సురేశ్, అముల్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న కవాలి ప్రోగ్రాం

నవతెలంగాణ-తాండూర్

మండల కేంద్రంలోని దర్గా వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో భాగంగా కావాలి కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరు నుంచి ప్రముఖ కవాలి గాయకురాలు హర్ష నజ్ పార్టీ, మహారాష్ట్రకు చెందిన కవ్వాల్ సూఫీ గులాం తాజ్ పార్టీలు కవాలి ముఖా బిల్లాలో పాల్గొన్నారు. బుధవారం సందళ్ నిర్వహించి రాత్రి అంతా కావాలి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి దర్గా కమిటీ సభ్యులు ప్రజలకు అన్ని వసతులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తాండూర్ సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో తాండూర్ ఎస్ఐ డి కిరణ్ కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ఖలీల్, ముజాహిద్, రఫ్, అబూ సార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, శంకర్, బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు దత్తాత్రేయరావు, పెర్క రాజన్న పాల్గొన్నారు,



స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేద రోగుల కోసం స్వచ్ఛంద సంస్థలు సదుపాయాలు కల్పించేలా ముందుకు రావడం అభినందనీయమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను రిమ్స్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. సొసైటి తరపున చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ ఇప్పటికే బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా అంబులెన్స్‌ను తీసుకురావడం అభిందనీయమన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి రిమ్స్‌కు వచ్చే పేద రోగులకు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, సొసైటి అధ్యక్షుడు అజీజ్, సతీష్, సాబిర్ హుస్సేన్, శ్రీకాంత్, ఆసీఫ్ అలీ, భావన సింగ్, ప్రసన్న, మౌనిష్‌రెడ్డి పాల్గొన్నారు.

6న గద్దరన్న ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఆగస్టు 6న హైదరాబాద్ రవీంద్ర భారతిలో గద్దర్ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ గోవింద నాయక్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్దర్ పౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సభను కవులు కళాకారులు, కుల సంఘాలు మేధావి వర్గాలు ప్రజల మనిషిగా అందరిలో ఒకరిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై చివరి శ్వాస వదిలేంత వరకు ఉద్యమకారుడిగా ఎన్నో సేవలు చేసిన ఆయన ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఇచ్చోడ

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డి సోదరుడు కళ్లెం దయాకర్‌రెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి గురువారం మండల కేంద్రంలోని వారి నివాసానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్, మావల మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్‌రెడ్డి, యువజన నాయకులు రంజిత్ రెడ్డి, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, బీసీ మండల అధ్యక్షుడు చొలె ప్రభాకర్, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తూరి లక్ష్మణ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి పెద్ద భీం రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్. మహబూబ్, నడికుంట ఆశన్న పాల్గొన్నారు.

ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన డి.సోమయ్య



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ ఎంఈఓగా డి.సోమయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు 19 సంవత్సరాలు సుదీర్ఘకాలం కౌటాల ఎంఈఓగా విధులు నిర్వహించి, ప్రస్తుతం ఆదిలాబాద్ మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పశువులను ఇంటి ఆవరణలో ఉంచుకోవాలి

నవతెలంగాణ-మందమర్రి

పశువులను యజమానులు ఇంటి ఆవరణలో ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పశువులను యేదేచ్ఛగా వదిలేయడం వలన విచ్చలవిడిగా పురవీధులలో, ప్రధాన రోడ్లపై సంచరించడం వలన పాదాచారులకు, వాహనదారులకు ప్రమాదాలు జరిగి గాయాలపాలు అవ్వడం, ప్రాణాపాయం జరుగుతుందని ప్రజల నుంచి అనేక విజ్ఞప్తిలు వస్తున్నట్లు తెలిపారు. 48 గంటలలోపు యజమానులు పశువులను మీ ఇంటి ఆవరణలో ఉంచుకోవాలని లేనిచో పశువులను గోశాలలకు తరలిస్తామనని తెలిపారు. మున్సిపాలిటీ తీసుకొను చట్టపరమైన చర్యలకు యజమానులే పూర్తి బాధ్యులు అవుతారని పేర్కొన్నారు.

మహనీయులను అనుసరించాలి : శ్యామలదేవి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మహనీయులు సమాజం కోసం చేసిన వాటిని అనుసరించి ఆశయాలు నెరవేర్చాలని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. అన్నాబావుసాఠే 104వ జయంతి ఉత్సవాలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. దళిత శాఖ అభివృద్ధి అధికారి, అన్నాబావుసాఠే అసోసియేషన్, మాతంగ్ సమాజ్ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ అన్నాబావుసాఠేతో పాటు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాజం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంతకు ముందు అదనపు కలెక్టర్‌తో పాటు దళిత శాఖ అభివృద్ధి అధికారిణి సునితను సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలదేవి మాట్లాడుతూ తక్కువ చదువుకున్న కూడా అన్నాబావుసాఠే సాహిత్య రంగంలో రాణించారన్నారు. సమాజ హితం అనేక రచనలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అన్నాబావుసాఠే అసోసియేషన్ అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే, మాతంగ్ సమాజ్ సభ్యులు వాసుదేవ్, సదాశివ్ జాదవ్, శోభతాయి తుల్జాపూరే, యూనుస్ అక్బానీ పాల్గొన్నారు.

ఎన్నికల ముందిచ్చిన హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందిచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కే. రాజన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అనేక మందికి రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో రేషన్ సరుకులు అందలేదన్నారు. ఆరోగ్యశ్రీ, వైద్యానికి, నేడు రుణమాఫీకి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాలు అందక చాలా మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 సంవత్సరం నుంచి ఏ ఒక్క బీడీ పరిశ్రమల్లో పని చేసినటువంటి కార్మికులకు నేటి వరకు పెన్షన్ రాక జిల్లాలో దాదాపు 60 వేల మంది జీవన భృతి రావడం లేదన్నారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని వారికి తక్షణమే ఇండ్లు మంజూరు చేస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. కొత్త పెన్షన్‌లు వెంటనే పరిశీలించి ఇవ్వాలన్నారు. ధరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించి, వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.12వేలు, ఆసరా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మద్ది నర్సయ్య, గంగామణి, లక్ష్మి, కవిత, కమల, రజిత, పి.లక్ష్మి పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో...

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఖానాపూర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతిభవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇచ్చిన అన్నీ హామీలతో పాటు 8 గ్యారంటీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ అన్నారు. ఋణ మాఫీని కూడా హామీ ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోపు రూ.2 లక్షలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, తప్పులు పడిన వేలాది మంది రైతుల పేర్లను సరిచేసి వారికి బేషరతుగా రుణమాఫీ అందించాలని అన్నారు. పోడు సాగుదారులందరికి పట్టాలను, సాగు హక్కులను కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం లేని, వారికి ఇంటి స్థలాన్ని, గృహ నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, అర్హులైన వారందరికి ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రైతాంగా రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) మండల నాయకులు జక్కుల రాజన్న, మడావి అంకుష్‌రావ్, కుంచపు ఎల్లయ్య, దాదాబాయి, వర్మ, కత్తుల శ్రీకాంత్, దాదేబాయి ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్‌లో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్‌సింగ్ అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మావల తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్‌సింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అనేక మందికి రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో రేషన్ అందకపోవడం లేదా ఆరోగ్య శ్రీ, వైద్యానికి, నేడు రుణమాఫీకి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాలు అందక చాలా మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇండ్లు లేని వారికి తక్షణమే ఇండ్లు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ధరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించి, వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.12వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడప సురేష్, కుమ్ర అశోక్, ఉమ్రే నితిన్, రాజు, రేణుక, కుమ్ర శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయం



నవతెలంగాణ-బోథ్

ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడాల స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణపై తుది తీర్పునిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సంబరాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. దేశ చరిత్రలో సుదీర్ఘంగా సామాజిక ఉద్యమంగా 30ఏండ్లు బలమైన పట్టుదలతో లక్ష్యం వైపు ప్రయాణం చేస్తూ, సమర్థవంతమైన నాయకత్వం కలిగిన మాదిగల ఆశాజ్యోతి మంద కృష్ణ నిరంతరం జాతి పోరాటాన్ని ముందుకు నడిపి శ్రమించి ఆయన కృషి ఫలితం దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేపు గణేష్, నాయకులు అన్నపాక అశోక్, కారం రవి, పాలెపు గోపి, కొంకటి గంగాధర్, నల్ల చిన్నయ్య పోనగంటి ప్రసాద్, కలిగేట్ లక్ష్మణ్, నల్ల నారాయణ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తూ ఎంతోమంది మాదిగ జాతి బిడ్డలు అమరులు కావడం జరిగిందని వారి త్యాగ ఫలితం గుర్తించిన సుప్రీంకోర్టు నేడు రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకునే అధికారమిచ్చిందని మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందాల రాజన్న అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను రాష్ట్రాలకు చేసుకొనే అధికారం ఇచ్చినందుకు సుప్రీంకోర్టు ధర్మాసనానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీల వర్గీకరణను తక్షణమే అమలులోకి తెస్తానని తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి నాగన్న, నాయకులు మల్యాల మనోజ్, నక్క రాందాస్, కదరాపు ప్రవీణ్, బండారి అశోక్, మోచి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల శంకర్ కృష్ణ, నవీన్, దయాకర్, బిక్కి గంగాధర్, దర్శనాల నగేష్, ఇజ్జగిరి అశోక్, సంజయ్, సతీష్, సుద్దాల శివకుమార్, జువ్వాక నర్సిములు, మోతె రాజన్న పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు...

ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏండ్ల నుంచి చేస్తున్న పోరాటానికి సుప్రీం కోర్టు తీర్పుతో న్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సుప్రీం తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుకున్నారు. గురువారం కలెక్టర్ చౌరస్తాలో టపాసులు పేల్చి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, వర్గీకరణ ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిక ఫ్లెక్సీకి పాలాబిషేకం చేస్తూ, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెలి మల్లేష్ మాట్లాడుతూ తమ 30 ఏండ్ల పోరాటానికి న్యాయం జరిగిందని తెలిపారు. అనేక అవమానాలు, నిందలు, రాజకీయ పార్టీల మోసపూరిత వాగ్దానాలు, దాడులు, నిర్బంధాలు అన్నింటిని తట్టుకున్నామన్నారు. నేడు సుప్రీం కోర్టు వర్గీకరణ బాధ్యతలు రాష్ట్రాలకే అప్పగిస్తు తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో అన్నబావు సాతే అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్లె ఉద్దవ్, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పసుల శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు గైక్వాడ్ సురేఖ, కాంబ్లె నాందేవ్, ఈర్ల ఎల్లన్న, పసుల వేణుకుమార్, సచిన్, శ్రీహరి పాల్గొన్నారు.

తలమడుగు : ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ అనగానే ప్రజలకు ముందుగా గుర్తొచ్చే పేరు మందకృష్ణ మాదిగని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సుప్రీంకోర్టు తీర్పు మేరకు మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ వర్గీకరణపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఉద్యమాలు నడిపిస్తూ నేడు సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఏబీసీడీ వర్గీకరణపై సానుకూలంగా తీర్పును ఇవ్వడంతో దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ సైన్యం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొంటిముక్కల ప్రేమేందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంచుకుని ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, సతీష్, అఖిలేష్, గంగన్న, అనిల్, వినోద్, అశోక్, అజయ్, శివమణి, రాజు, జైపాల్, వినయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

కెరమెరి : సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణతో మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొరల వెంకటేష్ మాదిగ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్ల వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు చేయడంపట్ల మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విషధికరించి, వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడం ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన విద్యార్థి, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో న్యాయం జరుగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో యావత్తు మాదిగ, మాదిగ ఉపకులాలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్‌రాం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య మాదిగ, కంబాల వినేష్ మాదిగ, రామిల్లా నరేష్ మాదిగ, పెంటపర్తి రవి మాదిగ, కూటికెలా సురేష్ మాదిగ, గోగార్ల అశోక్ మాదిగ, గాయక్వాడ్ రాంచందర్, గాయక్వాడ్ రాజేందర్ పాల్గొన్నారు.

